విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :145 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | సోమవారం 12 అక్టోబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## ఏపీలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

- వివిధ అలంకరణల్లో దర్శనమిస్తున్న అమ్మవార్లు
- రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి
- అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు
- పదిరోజుల పాటు అమ్మవార్లు విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు.
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైన దసరా శరన్నవరాత్రులు

**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. పదిరోజుల పాటు అమ్మవార్లు వివరాలు 2లో..



## విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

- ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని సీఎం ఆదేశం
- దసరా సామాన్యుల పండుగలా జరగాలి, వీఐపీలదిగా కాదని స్పష్టం
- అక్టోబర్ 13 నుంచి జాతీయ స్థాయి సరస్ మేళాకు పకడ్బందీ ఏర్పాట్లు
- విజయవాడ ఉత్సవ్ 2.0తో ఆర్థిక కార్యకలాపాలు పెరగాలని సూచన
- రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో సీఎం సమీక్ష



**విజయవాడ**

విజయవాడలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు, త్వరలో ప్రారంభం కానున్న జాతీయ స్థాయి సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ 2.0లను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ భారీ కార్యక్రమాల విజయానికి దేవాదాయ, పర్యాటక శాఖలతో పాటు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఉన్నతాధికారులతో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. దసరా ఉత్సవాలు సామాన్యుల పండుగలా జరగాలని, వీఐపీల కోసం కాదని సీఎం స్పష్టం చేశారు. "ఇంద్రకీలాద్రి ఉత్సవాలు సామాన్యుల దసరాగా ఉండాలి, వీఐపీల దసరాగా కాదు. దీనికి అన్ని వర్గాలు సహకరించాలి" అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు వస్తున్న నేపథ్యంలో, వారి రాక వల్ల సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సూచించారు. వీఐపీల రాకతో విధించే ట్రాఫిక్ ఆంక్షల గురించి ప్రజలకు ముందుగా తెలియజేయాలని, వారి ఇబ్బందులను తగ్గించేందుకు వివరాలు 2లో..



## ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీదారుగా భారత్

- 25 నగరాలకు మెట్రో సేవలు
- 13 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చెన్నై విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం
- 2014 నుంచి మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 11 రెట్లు పెరిగాయి
- తయారీ రంగంలో వృద్ధి వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి
- పరిశ్రమలు, రవాణారంగం హబ్‌గా తమిళనాడు తయారవుతోంది
- రాష్ట్రాలు శరవేగంగా అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం.

## ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన

- జగన్ అందుకే తప్పుడు కథనాలు, కార్టూన్లతో తప్పుదోవ పట్టిస్తున్నారు: మంత్రి కొల్లు రవీంద్ర
- ఈడీ విచారణకు రాజకీయ రంగు పులుముతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని తీవ్ర విమర్శలు
- అవినీతి సొమ్ముతో పెట్టిన సాక్షి పత్రికతో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపణ
- కేసుల విచారణ వేగవంతం చేసి నిజాలు బయటపెట్టాలని మంత్రి రవీంద్ర డిమాండ్



**విజయవాడ**

వాస్తవాలను పక్కదారి పట్టించి, వాటిని రాజకీయంగా వాడుకోవడమే జగన్ రాజకీయ నీతి అని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తనపై ఉన్న ఆర్థిక నేరాల కేసుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు జగన్ ఎదుటివారిపై నిందలు వివరాలు 2లో..



## ఢిల్లీలో బారికేడ్లు తొలగించండి, మెట్రో నడపండి

- ఇంటర్నెట్‌పై ఆంక్షలు వద్దు: సుప్రీంకోర్టు
- ఢిల్లీలో అనవసర బారికేడ్ల తొలగింపునకు సుప్రీంకోర్టు ఆదేశం
- ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తప్ప మెట్రో, రైలు సేవలు ఆపవద్దని సూచన
- శాంతియుత నిరసనకారులను అక్రమంగా నిర్బంధించరాదని స్పష్టీకరణ
- నిరసనల వేళ ఆంక్షలపై దాఖలైన పిటిషన్లపై ప్రత్యేక విచారణ
- ఇంటర్నెట్, మెట్రో సేవలు పునరుద్ధరించామని కోర్టుకు తెలిపిన కేంద్రం



## ఆ చట్టాన్ని సవరించాల్సిందే

- పరీక్షల రోజుల్లో ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతులు నిలిపివేయాలి
- ఎన్‌టీఏ సంస్కరణలపై పార్లమెంటరీ కమిటీ
- ఎన్‌టీఏలో సంస్కరణలు, దాని బలోపేతంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కీలక సూచనలు
- 'ఇన్విజిలేషన్ ఫార్మాలిటీల కోసం 15 నిమిషాల అదనపు సమయం'
- మోదీ సర్కార్ అహంకారం వీడాలి : కాంగ్రెస్

## అడవితల్లి బాట లక్ష్యం అదే

- గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- రాజకీయాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా నిధుల కేటాయించాము
- అడవితల్లి బాట 2.0 ద్వారా రూ.2,052 కోట్లతో 2,569 పనులకు శ్రీకారం
- రంపచోడవరం నియోజకవర్గం కాకవాడ గ్రామసభలో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్



**అమరావతి**

రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గ్రామాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ముఖ్యంగా యువత భాగస్వాములై గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు ఆదివారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కాకవాడలో అడవితల్లి బాట 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించి, వాటిని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. రహదారుల నిర్మాణం ద్వారా గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, రవాణా, వివరాలు 2లో..



## ప్రభుత్వం భయపడుతోంది

- అందుకే సీఈసీపై పోరాటాన్ని తమపైకి మళ్లించుకుంది
- సీఈసీకి వ్యతిరేక నిరసనను ప్రభుత్వం తమపైకి మళ్లించుకుంటోంది
- గత 72 గంటల్లో దేశంలో ఎమర్జెన్సీని మించిన అరాచకం చూశాం
- మోదీ, అమిత్ షా ఆదేశాలతోనే ఎన్నికల సంఘం పనిచేస్తోంది
- సీజేపీ వ్యవస్థాపకుడి కుటుంబ విషాదంలో ఢిల్లీ పోలీసుల తీరు అమానుషం
- తమ పోరాటానికి మద్దతిచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు

# అడవితల్లి బాట లక్ష్యం అదే

-మొదటిపేజీ తరువాయి

మార్కెట్ సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సహకారంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పీఎం-జన్మన్, పీఎంజీఎస్వై-4, ఉపాధి హామీ పథకాల సమన్వయంతో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించాం. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల, ఏలూరు జిల్లాల్లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఈ కార్యక్రమం కింద 858 గిరిజన ఆవాసాలకు 1,662 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణానికి రూ.1,406 కోట్లతో పనులు చేపట్టాం. ఇదే స్ఫూర్తితో అడవితల్లి బాట 2.0 ద్వారా మరో 1,341 ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లతో మొత్తం 2,569 పనులను మంజూరు చేశాం.

2018లో చేపట్టిన పోరాట యాత్ర సందర్భంగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ ప్రాంతాల్లోని అనేక గిరిజన గ్రామాలను సందర్శించి, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను. రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గిరిజన ప్రాంతాలు అభివృద్ధికి ఎంత దూరంగా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాం. అయితే, గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం సాధారణ గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే ఎంతో క్లిష్టమైన ప్రక్రియ. కొండల మధ్య కిలోమీటర్ల మేర మార్గాలను ఏర్పాటు చేయడంతోపాటు, భారీ బండరాళ్లను తొలగించాలి. అవసరమైన చోట రాక్ కట్టింగ్, కంట్రోల్ బ్లాస్టింగ్ చేపట్టాలి. కొండ వాలులను స్థిరపరిచి, రహదారికి పటిష్ఠమైన పునాది వేసిన తర్వాత గ్రావెల్, ఇతర పొరలను ఏర్పాటు చేసి బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంటుంది.




### 83 వేల మంది రైతులకు లబ్ధి

గిరిజన కుటుంబాలకు స్థిరమైన ఆదాయాన్ని కల్పించి, వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఉద్యానవనాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉపాధి హామీ, వీబీ-జీ రామ్ జీ పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల్లో 85 వేల ఎకరాల్లో ఉద్యానవనాలను అభివృద్ధి చేసి, సుమారు 83 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చాం. ఏజెన్సీ ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడంతో పాటు, కాఫీ తోటలకు నీడనిచ్చే సిల్వర్ ఓక్ వంటి మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నాం. అలాగే, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు సుంకరమెట్ట కాఫీ తోటల్లో వుడెన్ బ్రిడ్జి, కానోపీ వాక్‌లను నిర్మించాం. మారేడుమిల్లిలో 11 హెక్టార్ల విస్తీర్ణంలో అరోమా కానోపీ వాక్, ట్రెక్కింగ్ వంటి కార్యకలాపాల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహిస్తున్నాం. నల్లమలలో జంగిల్ సఫారీని అభివృద్ధి చేయడం ద్వారా చెంచు గిరిజన కుటుంబాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నాం.

మైదాన ప్రాంతాల్లో నివసించే బంజారా, యానాది, యెరుకుల గిరిజన ఆవాసాలకు కూడా రహదారి సౌకర్యం కల్పిస్తున్నాం. పల్లెపండుగ కార్యక్రమం కింద ఇప్పటికే 167 ఆవాసాలకు 111 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించాం. పల్లెపండుగ 3.0 ద్వారా మరో 84 ఆవాసాలకు 63.4 కిలోమీటర్ల రహదారుల నిర్మాణ పనులు చేపట్టాం. అలాగే, అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో సీఎస్ఆర్ నిధులతో 25 అంగన్‌వాడీ కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాం. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, పోలవరం, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో జల్ జీవన్ మిషన్ కింద రూ.406 కోట్లతో 3,776 సింగిల్ విలేజ్ స్కీమ్ పనులు కొనసాగుతున్నాయి. మొత్తంగా పల్లెపండుగ కార్యక్రమం ద్వారా సుమారు రూ.7,481 కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

### రహదారులు, మొబైల్ కనెక్టివిటీకి అనుమతులు

గిరిజన ప్రాంతాల్లో రహదారులు, మొబైల్ కనెక్టివిటీ, పర్యాటక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, గిరిజన కుటుంబాల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అటవీ శాఖ నుంచి 555 రహదారి పనులు, 136 సెల్ టవర్ల ఏర్పాటు, 48 ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుల్స్ నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు మంజూరు చేశాం. మిగిలిన అటవీ అనుమతులు కూడా త్వరితగతిన లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. అరకులోని డుంబ్రిగుడ, కురిడి గ్రామాలను సందర్శించినప్పుడు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న వారితో పాటు, తీవ్రమైన రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్న గిరిజన గర్భిణుల ఇబ్బందులను గుర్తించాం. అత్యవసర సమయాల్లో వారికి సకాలంలో రక్తం అందించాలనే లక్ష్యంతో అరకు ఏరియా ఆసుపత్రిలో సుమారు రూ.కోటి సీఎస్ఆర్ నిధులతో ప్రత్యేక బ్లడ్ బ్యాంకును నిర్మిస్తున్నాం. వ్యవసాయ ఉత్పాదకతను పెంచి, రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రధానమంత్రి కృషి సించాయి యోజన 2.0 వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కంపోనెంట్ కింద రూ.68 కోట్లతో చేపట్టిన కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభిస్తున్నాం. రాష్ట్రంలోని 59 వాటర్‌షెడ్ ప్రాజెక్టుల పరిధిలో 34 వేల మందికి పైగా అర్హులైన రైతులకు 38 రకాల, 3 లక్షలకు పైగా వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయనున్నాం. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 80 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నాం.

### స్థానిక సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

వేములకొండ, రాకోట, సువర్లవాడ, దారగూడెం, దబ్బబయలస, తిరుగతిరళ్ళు, కాకవాడ, చకలవీధి, వెట్టిచెలకలు, సోకులగూడెం గ్రామాల ప్రజలతో నిర్వహించిన మాటామంతీ కార్యక్రమంలో స్థానికులు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన సమస్యలు, అవసరాలను నా దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నింటినీ మంజూరు చేస్తూ, సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఆదేశిస్తున్నాను. గిరిజనుల హక్కులను గౌరవిస్తూ, వారి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, అడవులను కాపాడే వారి జీవితాల్లో వెలుగులు నింపి, అభివృద్ధి ఫలాలను ప్రతి గిరిజన ఆవాసానికి చేర్చడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు

# ఆర్థిక నేరాల కేసుల నుంచి తప్పించుకునేందుకే జగన్ కాలయాపన

-మొదటిపేజీ తరువాయి

వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన పత్రికలో తప్పుడు కథనాలు, కార్టూన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గుడ్డ కాల్చి ఎదుటివారి మీద వేయడం జగన్‌కు అలవాటుగా మారిందని, దర్యాప్తు సంస్థల విచారణకు రాజకీయ రంగు పులుముతున్నారని ఆరోపించారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ సుమారు రూ.48 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలపై 2011లో కాంగ్రెస్ హయాంలోనే సీబీఐ కేసులు నమోదు చేసిందని మంత్రి గుర్తుచేశారు. "షెల్ కంపెనీలను సృష్టించి, కంపెనీల వాటాల విలువను కృత్రిమంగా పెంచి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసుల నుంచి తప్పించుకునేందుకే ఇప్పుడు జగన్ నానా తంటాలు పడుతున్నారు" అని రవీంద్ర వివరించారు.

### వివేకా హత్య నుంచి ఈడీ విచారణ వరకు.. అన్నీ నాటకాలే

తన బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులోనూ జగన్ రాజకీయ నాటకాలు ఆడారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. "అప్పట్లో చంద్రబాబుపై నిందలు వేస్తూ 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షి పత్రికలో కథనాలు రాయించారు. కానీ, ఆయన చెల్లెలు సునీత న్యాయపోరాటంతో నిజాలు వెలుగులోకి వచ్చి, విచారణ తాడేపల్లి ప్యాలెస్ వైపు దారితీయలేదా?" అని జగన్‌ను ప్రశ్నించారు. ప్రస్తుతం ఈడీ విచారణ వేగవంతం అవుతుండటంతో, దానిని అడ్డుకునేందుకు జగన్ 4,000కు పైగా డిశ్చార్జ్ పిటిషన్లు వేసి




కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

### అసత్యాల 'సాక్షి'.. దర్యాప్తు సంస్థలపై దుష్ప్రచారం

అవినీతి సొమ్ముతో ఏర్పాటైన సాక్షి పత్రిక, పేరుకు మాత్రమే సాక్షి అని, అది అసత్యాలకు నిలువుటద్దంగా మారిందని కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఈడీ అనేది కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని స్వతంత్ర దర్యాప్తు సంస్థ అని, రాష్ట్ర ప్రభుత్వానికి దానితో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. "విచారణ వేగవంతం అవుతుంటే, దానిపై రాజకీయ కక్ష సాధింపు అని ముద్ర వేస్తూ సాక్షిలో కార్టూన్లు, కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది దర్యాప్తు సంస్థల మనోస్థైర్యాన్ని దెబ్బతీయడమే" అని అన్నారు.

### ఆర్థిక నేరాలు సమాజానికి క్యాన్సర్ వంటివి

ఆర్థిక నేరాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, సమాజానికి క్యాన్సర్ వంటివని సుప్రీంకోర్టే చెప్పిందని మంత్రి గుర్తుచేశారు. "డబ్బుంటే కేసులను ఏళ్ల తరబడి సాగదీయవచ్చా? కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా విచారణను ఆలస్యం చేయవచ్చా? ఇది న్యాయవ్యవస్థను అపహాస్యం చేయడమే" అని రవీంద్ర మండిపడ్డారు. తన స్వార్థం కోసం కన్నతండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును సైతం కేసుల్లో ఏ5గా చేర్చే పరిస్థితికి జగనే కారణమయ్యారని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. 16 నెలలు జైలులో ఉన్నా జగన్‌లో మార్పు రాలేదని, ఇప్పటికీ 'రప్పా రప్పా' అంటూ యువతను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.

తప్పు చేసినవారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరని, విచారణలో కొంత ఆలస్యం జరిగినా శిక్ష అనుభవించడం ఖాయమని హెచ్చరించారు. కేసుల విచారణను వేగవంతం చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని దర్యాప్తు సంస్థలను, న్యాయస్థానాలను కోరారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా చట్టం నుంచి జగన్ తప్పించుకోలేరని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# అనకాపల్లి నూకాంబిక అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**విశాఖపట్నం :** అనకాపల్లి గవరపాలెంలో కొలువుదీరిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమ య్యాయి. మాజీ మంత్రివర్యులు, అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ఈ ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆలయ మండపంలో వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజలు ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఆలయ ధర్మకర్తలు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విజయవాడ ఉత్సవాలను గ్రాండ్ సక్సెస్ చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు. అక్టోబర్ 13 నుంచి 31 వరకు పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'జాతీయ సరస్ మేళా-2026' దేశానికే ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ మేళాకు, దుర్గమ్మ దర్శనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్న నేపథ్యంలో ఆమె పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన కోసం 576 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందులో 208 స్టాళ్లు ఏపీకి చెందినవని అధికారులు వివరించారు. మన రాష్ట్ర మహిళా పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను 'స్వయం ఏపీ' బ్రాండ్ కింద జాతీయ స్థాయిలో ప్రదర్శించి, విక్రయించేందుకు ఈ మేళా గొప్ప వేదిక కావాలని సీఎం అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0'ను కూడా ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా, ప్రజల భాగస్వామ్యంతో ఈ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. ఈ వరుస కార్యక్రమాల వల్ల భక్తులు, పర్యాటకుల రాకతో ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని, దానికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, ఎన్టీఆర్ జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

విశేష అలంకరాల్లో దర్శనం ఇవ్వనున్నారు. దసరా నవరాత్రులు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రోత్సవాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు దుర్గమ్మ బాలాత్రిపురసుందరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలిరోజు తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, అలంకార పూజలు నిర్వహించారు. భక్తులను ఉదయం 8 గంటల నుంచి దర్శనాలకు అనుమతించారు. రాత్రి 11 గంటల వరకూ దర్శనాలు కొనసాగుతాయి.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పశ్చిమగోదావరి జిల్లాలో వేర్వేరు చోట్ల వైభంగా మొదలయ్యాయి. తణుకు మండలం మండపాకలో ఎల్లారమ్మ ఆలయంలో కలశ స్థాపనతో ప్రారంభమైన ఉత్సవాలు పది రోజులపాటు జరగనున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. శరన్నవరాత్రుల మొదటి రోజు అమ్మవారు ముగ్ధ మనోహరమైన రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తణుకులోని కనకదుర్గ అమ్మవారి రజిత కవచాలంకృత అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.

### శ్రీశైలంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

శరన్నవరాత్రులలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా ఉంద్రాజవరం మండలం పాలంగిలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా ఉత్సవాల ప్రారంభం రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుని కుంకుమపూజలు నిర్వహిస్తున్నారు. అష్టాదశ శక్తిపీఠమైన శ్రీశైలం మహా క్షేత్రం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు శ్రీ భ్రమరాంబ దేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.

అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోనూ శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయాలు ముస్తాబు అయ్యాయి. పి. గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేట. అయినవిల్లి, పి,గన్నవరం మామిడి కుదురు మండలాల్లో అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలోని కోటదుర్గమ్మ దేవస్థానంలో నేడు అమ్మవారు నిజరూప దర్శనంలో దర్శనం ఇచ్చారు. దసరా నేపథ్యంలో పట్టణంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

### 1108 కలశాలతో నగరోత్సవం

బాపట్ల జిల్లా చీరాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చీరాల సంతబజార్ లో కొలువై ఉన్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. 1108 కలశాలతో నగరోత్సవం నిర్వహించారు. పసుపు, కుంకుమలతో మహిళలు శాస్త్రోక్తంగా జలాభిషేకం చేశారు. అనంతరం కనకధారా పారాయణం చేశారు. అమ్మవారికి చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత శరన్నవరాత్రులు పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో కలశాలతో భవాని భక్తులు భారీ ఊరేగింపు నిర్వహించారు. డప్పులు మేళాలతో నృత్యాలు చేస్తూ కలశాల వీధుల్లో ఊరేగించారు. అనంతరం స్థానిక దుర్గాలమ్మ చెట్టు అమ్మవారి ఆలయ వద్ద మహిళా భక్తులు ఆలయ ప్రదర్శన చేశారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. ప్రధాన రహదారిపై విద్యుత్ కాంతులతో వెదజల్లుతున్న అమ్మవారి చిత్రపటం ఏర్పాటు చేశారు. నేటి నుంచి పది రోజులపాటు అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ఉత్తరాంధ్రలో వైసీపీ గ్రాఫ్ ఏమౌతోంది



**విశాఖపట్టణం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అత్యంత బలమైన కోటగా నిలిచిన ఉత్తరాంధ్రలో ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. 2024 ఎన్నికల ఓటమి తర్వాత కుదురుకుంటుందని భావించినప్పటికీ, కీలక నేతల వరుస రాజీనామాలు, సస్పెన్షన్లతో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. విజయనగరం జిల్లాలో పార్టీకి వెన్నెముకగా ఉన్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్సార్సీపీకి రాజీనామా చేయడంతో బొత్స సత్యనారాయణ ప్రాబల్యంపైనే పెద్ద ప్రశ్నమార్క్ పడింది. దానికి తోడు బడ్డుకొండ అప్పలనాయుడు సస్పెన్షన్, సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే దువ్వాడ శ్రీను పార్టీకి దూరం కావడంలాంటి కారణాలతో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పార్టీ కొంత చేటు తెచ్చింది. ఇక .విశాఖపట్నం రాజకీయాలను పరిశీలిస్తే, ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ సహా పలువురు కీలక నేతలు వైఎస్సార్సీపీకి వీడ్కోలు పలికారు. మిగిలిన కొద్దిమంది సీనియర్ నాయకులు సైతం వైఎస్సార్సీపీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. పార్టీ వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటమే కాకుండా, నూతనంగా పార్టీలో చేరేందుకు ఏ ఒక్క ద్వితీయ శ్రేణి నాయకుడు కూడా ఉత్సాహం చూపడంలేదు. అధిష్టానం ఎంత ఒత్తిడి తెచ్చినా క్షేత్రస్థాయిలో కేడర్ను సమాయత్తం చేసే నాయకులు కరువయ్యారు. శ్రీకాకుళం నుంచి విజయనగరం వరకు పార్టీని నడిపించాల్సిన సీనియర్ నేత బొత్స సత్యనారాయణ ప్రభావం కూడా ఇప్పుడు నామమాత్రంగానే మారిపోయింది. తన స్వంత మేనల్లుడైన మజ్జి శ్రీనివాసరావును కూడా పార్టీలో నిలుపుకోలేకపోయారనే విమర్శలు వైఎస్సార్సీపీ వర్గాల నుంచే వస్తున్నాయి. రీజినల్ కోఆర్డినేటర్లు, ఇన్ఛార్జులు వచ్చి సమీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ, అవి కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమవుతున్నాయి.

ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం తర్వాత ప్రజల్లో ఉన్న ఆ వ్యతిరేకతను అధిగమించేందుకు వైఎస్సార్సీపీ రీ-బిల్డింగ్ ప్లాన్స్ ఏవీ ఉత్తరాంధ్రలో పనిచేయడం లేదు. ఓటమి నిరాశ నుంచి బయటపడకముందే వరుస వికెట్లు పడిపోతుండటంతో పార్టీ క్యాడర్ అయోమయంలో వుంది. సరైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహం, క్షేత్రస్థాయి పోరాటాలు లేకపోతే.. ఒకప్పుడు తన సొంత కోటగా భావించిన ఉత్తరాంధ్రలోనే వైఎస్సార్సీపీ ఉనికి ప్రమాదంలో పడే అవకాశం ఉంది.

# రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్ ను ప్రారంభించిన పెమ్మసాని.

**గుంటూరు, పెన్ సత్తా, అక్టోబర్ 11:** లోని లక్ష్మీపురం ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్ బో చిల్డ్రన్ హాస్పిటల్, బర్త్ రైట్ బై రెయిన్బో హాస్పిటల్స్ ను స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి తో కలిసి గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెమ్మసాని మాట్లాడుతూ హైదరాబాద్ స్థాయిలో అందుబాటులో ఉండే అంతర్జాతీయ స్థాయి వైద్య సౌకర్యాలు మన ఇపుడు గుంటూరుకు కూడా అందుబాటు లోకి తీసుకువచ్చారు. ఈరోజు దాదాపు రెయిన్బో హాస్పిటల్ దేశ వ్యాప్తంగా ఎంత సక్సెస్ అయ్యాయో అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పటికీ 26 బ్రాంచ్ లను రెయిన్ బో హాస్పిటల్స్ ప్రారంభించుకున్నారు. 25 వారాల లోపు జన్మించిన పిల్లలలో చాలా తక్కువ బర్త్ సక్సెస్ రేట్ ఉంటుంది. కానీ రైన్బో హాస్పిటల్ ద్వారా సక్సెస్ రేట్ ఎక్కువగా పెంచడం ఇక్కడికి వైద్యుల సమర్థతకు నిదర్శనం అన్నారు. ఇంత సేవ చేస్తున్నటువంటి రమేష్ వైద్య సేవ దక్షతను గుర్తించి, ఈరోజు ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రావడం జరిగింది. గల్లా మాధవి మాట్లాడుతూ మాతా, శిశు విభాగం అనేది చాలా సెన్సిటివ్ విభాగం. ఇలాంటి విభాగానికి ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాలంటే కచ్చితంగా నమ్మక మైనటువంటి ఆసుపత్రికి మాత్రమే వెళ్లాలని ప్రజలు కోరుకుంటారు. అలాంటిది పిల్లల ఆరోగ్యం అంటేనే రెయిన్బో హాస్పిటల్ అనే స్థాయిలో ఎదిగిన ఈ హాస్పిటల్ పై ప్రజలు నమ్మకం ఉంచుతున్నారు. ఈ క్రమంలో గుంటూరులో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ప్రారంభించడం పట్ల హాస్పిటల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేస్తున్నాను. డాక్టర్ రమేష్ మాట్లాడుతూ డాక్టర్ గా, బిజినెస్ మాన్ గా, రాజకీయ వేత్తగా ఎదిగినటువంటి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. గుంటూరులో ప్రారంభించిన ఇటువంటి ఈ బ్రాంచ్ ఆంధ్ర ప్రదేశ్ లో 26 వ బ్రాంచ్ గా ప్రారంభిస్తున్నామన్నారు.నెఫ్రాలజీ, హార్ట్, న్యూరాలజీ వంటి ఎన్నో ఆపరేషన్స్ హబ్ హాస్పిటల్ లో చేసే అవకాశం మాత్రమే ఉంటుందన్నారు. ప్రస్తుతం హైదరాబాదులో ఏవైతే అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్లు చేయిస్తున్నామో, వాటిని త్వరలో ఇక్కడ కూడా చేస్తామని చెప్పగలుగుతున్నాము.అతి తక్కువ బరువుతో జన్మించిన పిల్లలను 1-2 కాదు ఇప్పటివరకు మా రెయిన్బో హాస్పిటల్ 3 వేలకు పైగా పిల్లలను బతికించిందిని గర్వంగా చెప్పగలుగుతున్నాము అని తెలిపారు.








# పెందుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ సీఎం రమేష్ భరోసా.

- ఆరిపాక, అంతకాపల్లిలో రూ.2.20 కోట్ల పనులకు శ్రీకారం.
- మోదీ సేవకు అభినందనలు తెలుపుతూ సేవా సంకల్ప యాత్ర చేసిన కూటమి నేతలు.
- ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లను ను ప్రారంభించిన కూటమి నేతలు.
- కాశీ విశ్వనాథుడు, అయోధ్య శ్రీరాముడి దర్శనానికి ప్రతి గ్రామానికి అవకాశం.
- రానున్న యాత్రల్లో 80 శాతం మంది మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తాం.
- స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి ఎంపీ.
- అభివృద్ధే లక్ష్యం, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్.




**పెందుర్తి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అన్నారు. పెందుర్తి నియోజకవర్గం సబ్బవరం మండలం ఆరిపాక, అంతకాపల్లి గ్రామాల్లో ఆదివారం రూ.2 కోట్ల 20 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ సీఎం రమేష్, పెందుర్తి ఎమ్మెల్యే, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు పాల్గొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చొక్కాకుల వెంకటరావు తదితర కూటమి నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కి అభినందనలు తెలియజేస్తూ గొటివాడ దామోదర లా కాలేజ్ నుంచి, ఆరిపాక వరకు కూటమి నాయకులు సేవా సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆరిపాక గ్రామం నందు ఉన్న హైస్కూల్లో ఎంపీ సీఎం రమేష్ ఎంపీ నిధులతో నిర్మించిన నూతన ఆర్వో ప్లాంట్ ను స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అత్యధిక మెజారిటీ అందించిన ప్రాంతాల్లో పెందుర్తి ముందుండటం పై ఎంపీ సీఎం రమేష్ ప్రత్యేకంగా స్పందించారు. తన పై విశ్వాసం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించిన పెందుర్తి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించడం, స్థానిక సమస్యలను పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు ఆధ్యాత్మిక యాత్రల ద్వారా పుణ్యక్షేత్రాల దర్శన భాగ్యం కల్పించేందుకు కృషి చేస్తామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. కాశీ విశ్వనాథుడి దర్శనం, అయోధ్యలో శ్రీరాముడి దర్శనం చేసుకునేందుకు ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. రానున్న యాత్రల్లో స్థానిక మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తూ 80 శాతం మంది మహిళలను తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సామాన్య ప్రజలకు సైతం పుణ్యక్షేత్రాల దర్శనం సులభతరం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సీఎం రమేష్ పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజల మధ్య నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకులను ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని అన్నారు. ప్రస్తుత ఎంపీ సీఎం రమేష్ అందిస్తున్న ప్రోత్సాహంతో పెందుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. పారిశ్రామికంగా జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న పరిస్థితులను ప్రజలు మరువకుండా కూటమికి మద్దతుగా నిలిచారని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. రావులమ్మపాలెం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జి తదితర నాయకులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. స్థానిక కూటమి నాయకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతకాపల్లి పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు ప్రజలకు వివరించారు. భవిష్యత్తులో చేపట్టనున్న పనుల వివరాలను వెల్లడించారు. సుమారు రూ.4 కోట్ల విలువైన అభివృద్ధి పనులను రెండున్నర సంవత్సరాల వ్యవధిలో చేపట్టడం అభినందనీయమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. బహిరంగ సభ అనంతరం ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఇతర స్థానిక కూటమి నాయకులు చొక్కాకుల వెంకటరావు స్వగృహానికి వెళ్లారు. అక్కడ ఆయనతో పాటు స్థానిక నాయకులతో కలిసి విందు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో పరస్పరం మాట్లాడి గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యలు, రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణ పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి పద్మజ, మండల రెవెన్యూ అధికారి అరుణ్ చంద్ర, యువ నాయకులు గండి వంశీ, మాజీ ఎంపీపీ చొక్కకల గోవింద్, బీజేపీ జనరల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సీనియర్ నాయకులు బర్నికాన బాబురావు, వనం సత్యనారాయణ, రాష్ట్ర కనీస వేతనాల డైరెక్టర్ బల్లెడ్డి అప్పారావు, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 11:** మండల కేంద్రంలోని జనసేన పార్టీ ఆఫీస్ వద్ద ఉమ్మడి విశాఖపట్నం జిల్లా రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమక్షంలో, ముత్యాలమ్మ పాలెం మాజీ సర్పంచ్ చింతకాయల సుజాత నాయకత్వంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింతకాయల రాము మాజీ లంకెలపాలెం కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన తన అనుచరులు సుమారు 85 మంది వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరడం జరిగినది. ముత్యాలం పాలెం దిబ్బపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులు, యువకులు, మహిళలు అందరికీ ప్రియతమ నాయకులు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జనసేన పార్టీ కండువాలు కప్పి జనసేన పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ఈరోజు జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ లోకి చేరిన వారి అందరిని అభినందిస్తూ పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటానని, అందరినీ నా కుటుంబ సభ్యులుగా భావించి మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ.

- నిత్యావసరాలు పంపిణీ చేసిన గంటా.





**భీమిలి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత నెలలో తుపాను వల్ల నియోజకవర్గం పరిధి లోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం, సర్కిల్ 3 లలో నష్టపోయిన 3,530 మంది మత్స్యకారులకు 4 వార్డు పరిధి లోని కె.నగరపాలెంలో ఆదివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట నిషేధ కాలంలో అర్హులైన 1.30 లక్షల మంది ఖాతాలకు నేరుగా రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 262 కోట్ల మత్స్యకార భరోసా జమ చేస్తున్నామని తెలిపారు. మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్లకు నెలకు 3 వేల లీటర్లు.. మోటారైజ్డ్ బోట్ ఆపరేటర్లకు 300 లీటర్ల చొప్పున డీజిల్ పై రూ.9 సబ్సిడీ అందజేస్తున్నామని తెలిపారు. ప్రమాదకర మైన మత్స్యకార వృత్తిలో వేటకు వెళ్లిన వారు ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతారన్నారు. గత నెలలో తుపాను వల్ల సముద్రంలో వేటకు వెళ్లలేని ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం ఒక్కో కేజీ కంది పప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల సహా మత్స్యకార గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అందిస్తున్న అన్ని పథకాలు వినియోగించు కోవాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, గొలగాని నరేంద్ర, వై. అనీల్ ప్రసాద్, పాసి త్రినాథ్, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, గరే గుర్నాథ్, లొడగల అప్పారావు, నాగోతి శివాజీ, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# తాటితూరులో వైభవంగా శ్రీ సరస్వతీ దేవి నవరాత్రి మహోత్సవాలు

**భీమిలి , పెన్ సత్తా, అక్టోబర్ 11:**విశాఖపట్నం జిల్లా తాటితూరు గ్రామంలోని కుమ్మరి వీధిలో శ్రీశ్రీశ్రీ సరస్వతీ దేవి నవరాత్రి మహోత్సవాలు శాలివాహన యువజన సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 11 నుంచి 21వ తేదీ వరకు జరిగే ఈ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం సరస్వతీ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ నెల 16వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు శ్రీ సరస్వతీ దేవి మందిరం వద్ద అక్షరాభ్యాస కార్యక్రమం, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలకు చిన్నారులు, తల్లిదండ్రులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అక్టోబర్ 21వ తేదీ బుధవారం గోస్తనీ నదిలో అమ్మవారి విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు ఈ మహోత్సవాల్లో పాల్గొని సరస్వతీ దేవి అమ్మవారి ఆశీస్సులు పొందాలని శాలివాహన యువజన సేవా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మానసిక దివ్యాంగుల ఆశ్రమానికి నిత్యావసర సరుకుల పంపిణీ



**పెందుర్తి, పెన్ సత్తా, అక్టోబర్ 11**విశాఖపట్నం జిల్లా మాతృభూమి సేవా సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో పెందుర్తిలోని మానసిక దివ్యాంగులు, నిరాశ్రయుల ఆశ్రమంలో ఆదివారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ ఆశ్రమంలో 268 మంది ఆశ్రయం పొందుతున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఆశ్రమంలోని పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించిన సంఘం ప్రతినిధులు, ఆశ్రయం పొందుతున్న వారికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. అవసరమైన వారికి అండగా నిలవడం, వారి జీవన పరిస్థితులను మెరుగుపరిచేందుకు కృషి చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన దాతలకు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు లక్ష్మాజీ, కోశాధికారి నీలకంఠ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుధీర్, కార్యవర్గ సభ్యులు జగన్ మోహన్, త్రినాథ్, కర్రీ రాజు, నీలకంటేశ్వరరావు, రాజు, ఆశ్రమ నిర్వాహకుడు ప్రకాష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఐ. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.ద

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న వైసీపీకి ప్రజలే బుద్ధి చెబుతారు దగ్గుపాటి.

- కోర్టుల ద్వారా అడ్డుకున్నా పార్టీ తరుపున బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తాం.
- రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీ.
- కార్యక్రమంలో పాల్గొన్న వేలాదిమంది పార్టీ శ్రేణులు, బీసీ నాయకులు.







**అనంతపురం, పెన్ సత్తా, అక్టోబర్ 11:** బీసీలకు రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యత లేకుండా చేస్తున్న వైసీపీకి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతానికి ఖరారు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సర్కిల్ వద్ద ఈ భారీ ర్యాలీ ప్రారంభ మైంది. వేలాదిమంది బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ నుంచి ఆర్ట్స్ కళాశాల సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ బీసీలంటే టీడీపీ, టీడీపీ అంటే బీసీలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచే స్వర్గీయ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ ప్రాధాన్యతను కల్పించారని గుర్తు చేశారు. 1987 లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ఇస్తే, 1995 లో సీఎం చంద్రబాబు నాయుడు వాటిని 34 శాతానికి పెంచారని వివరించారు. కానీ గత వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఆ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించి, దాదాపు 11 వేల మంది బీసీలకు పదవులు లేకుండా ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. 34 శాతం రిజర్వేషన్ల కోసం తాము హైకోర్టు, సుప్రీం కోర్టు లకు వెళ్లినా వైసీపీ అడ్డుకుందని విమర్శించారు. కోర్టుల ద్వారా అడ్డుకున్నా పార్టీ పరంగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళంలో అచ్చెన్నాయుడు నుంచి, పెనుకొండలో సవిత వరకు ఎంతో మంది బీసీలను మంత్రులను చేశారని, అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపీ స్థానాలు, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి కూడా బీసీలకే ఇచ్చి గౌరవించామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తూ వారి వెంట నడుస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీల పితామహుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కోర్టుల ద్వారా చట్ట బద్ధంగా ఇబ్బందులు సృష్టించాలని వైసీపీ చూసినప్పటికీ, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ప్రాతినిధ్యం కల్పించి తీరుతుందని స్పష్టం చేశారు. గతంలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా కూడా బీసీలకు న్యాయం చేశామని గుర్తు చేశారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వైసీపీకి రాబోయే రోజుల్లో బీసీ సమాజం గట్టి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. బీసీలు ఎక్కడున్నా సరే వారికి టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి న్యాయం చేస్తుందన్నారు. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూకాంబిక అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం.

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ.











**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** గవరపాలెంలో కొలువుదీరిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ఈ ఉత్సవాలను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ మండపంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమ పూజలు ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, ఆలయ ధర్మకర్తలు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి..చింతమనేని.





- 34% రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం.
- దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్పష్టం.
- సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూనే పార్టీ పరంగా 34% సీట్లు కేటాయించి న్యాయం చేస్తాం.
- కోర్టుల్లో పిటిషన్లు వేసి 16,800 మంది బీసీల ఎదుగుదలను సమాధి చేసిన చరిత్ర వైకాపాది.
- బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిన స్వార్థ నాయకుడు జగన్.
- బిసిలకు రాజ్యాధికారం కల్పించింది తెలుగుదేశం పార్టీయే.

**దుగ్గిరాల, పెన్ సత్తా, అక్టోబర్ 11:** తెలుగుదేశం పార్టీ మొదటి నుంచీ బడుగు, బలహీన వర్గాల పక్షపాతని, బీసీల రాజకీయ అభ్యున్నతి కోసం కల్పించిన 34 శాతం రిజర్వేషన్ల అమలుకు పార్టీ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి బీసీ నాయకులు, ప్రతినిధులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ల అంశం పై తెలుగుదేశం పార్టీ వైఖరిని, గత వైకాపా ప్రభుత్వం చేసిన ద్రోహాన్ని గణాంకాలతో సహా ఎండగట్టారు.

– బీసీలకు రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీనే -- ఎమ్మెల్యే చింతమనేని:

చారిత్రక రిజర్వేషన్లు, 1987లో స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిసారిగా బీసీలకు 20 శాతం, ఆ తర్వాత 1995 లో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 34 శాతం రిజర్వేషన్లు కల్పించి బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా ఉన్నత స్థానాల్లో నిలబెట్టింది ముమ్మాటికీ తెలుగుదేశం పార్టీయేనని గుర్తుచేశారు.

పార్టీ పరంగా 34 శాతం సీట్లు: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై గతంలో న్యాయపర మైన చిక్కులు వచ్చి సుప్రీంకోర్టు కోటా తగ్గించినప్పటికీ, బీసీలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాబోయే ఎన్నికల్లో చట్టపరమైన పరిమితులతో సంబంధం లేకుండా పార్టీ పరంగానే 34 శాతం సీట్లను బీసీలకే కేటాయించి తీరుతామని పునరుద్ఘాటించారు. టీడీపీ చిత్తశుద్ధి: రిజర్వేషన్లను 50 శాతం పరిమితి దాటించి అమలు చేసేందుకు అవసర మైన ఎంపిరికల్ డేటాను అందించడమే కాకుండా, టీడీపీ బీసీ మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి న్యాయ పోరాటం చేసిందని తెలిపారు. బీసీల గొంతు కోసిన వైకాపా 'గొడ్డలి' పాలన గతంలో బడుగు బలహీన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెం.105, 1065లు జారీ చేస్తే, తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల మేరకు వైకాపా నేతలు కోర్టులో పిటిషన్లు వేసి అడ్డుకున్నారని మండి పడ్డారు.

హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు లో సవాలు చేయకుండా వదిలేసి బీసీలకు వైకాపా తీరని అన్యాయం చేసిందన్నారు. ఒకవేళ ఆనాడు 34 శాతం రిజర్వేషన్లు అమలై ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 16,800 మంది బీసీలు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లుగా పదవులు పొంది ఎదిగేవారని, ఆ అవకాశాన్ని కాలరాసి బీసీల రాజకీయ సమాధి కట్టిన చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే వైకాపా నాయకులు, వారు సామాజికంగా, రాజకీయంగా ఎదగకూడదనే కుట్రతోనే కోర్టులను ఆశ్రయించారని ఆరోపించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దెందులూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యం కల్పించి వారిని గెలిపించుకుంటామని, కూటమి ప్రభుత్వంలో బీసీల సంక్షేమం, రక్షణ, ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీల అధ్యక్షులు మరడాని రవి, ఈడుపుగంటి అనిల్, నాగనబోయిన సత్యనారాయణ, పెదవేగి సొసైటీ చైర్మన్ తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పరసా వెంకట్రావు, ముందూరు సొసైటీ చైర్మన్ కొనకల్ల శివమణి, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాస్, రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, జిల్లా బీసీ సెల్ నాయకులు యిప్పిలి వెంకటేశ్వర రావు (వైవియర్), పోతునూరు సొసైటీ చైర్మన్ బొడ్డేటి మోహన్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తలకొండ జమలయ్య, మందపాటి వెంకట్రావు, మాజీ సర్పంచ్ మేక కనకరాజు, మోరు విజయ రామరాజు సహా పలువురు బిసి సెల్ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్లమెంట్ పరిది ఎన్నికల నిర్వహణ కమిటీ, సభ్యుల సమావేశం.








- స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి కొణతాల.
- బలమైన అభ్యర్థుల ఎంపికతో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలి కొణతాల.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించేలా సమష్టిగా పనిచేయాలని, కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ అత్యధిక స్థానాల్లో విజయం సాధించే దిశగా కార్యాచరణ రూపొందించాలని మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచించారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ కమిటీ, సమన్వయకర్తలు, నిర్వహక దళ్ సభ్యులను ఏర్పాటు చేసిన నేపథ్యంలో, అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఈరోజు కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న కొణతాల రామకృష్ణ, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ పి.వి.ఎస్.ఎస్. రాజు, యలమంచిలి నియోజకవర్గం నుంచి శ్రీ వేణి, మాడుగుల నియోజకవర్గం నుంచి ఎం. సన్యాసి నాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో జనసేన బలాన్ని మరింత పెంచుకోవడానికి కీలకమని పేర్కొన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, స్థానిక ప్రజాభిప్రాయం, అభ్యర్థుల బలాబలాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. బలమైన అభ్యర్థుల ఎంపికే విజయానికి కీలకం అని పేర్కొంటూ, ప్రజల్లో మంచి గుర్తింపు, ఆదరణ కలిగి ఉండటంతో పాటు ప్రజాసేవలో చురుకుగా పాల్గొనే నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన అవకాశాలు కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.కూటమి భాగస్వామ్య పార్టీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ, పరస్పర అవగాహనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి స్థానంలో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రూపొందించి, ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావడంతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించేలా సమన్వయకర్తలు, నిర్వహణ కమిటీ సభ్యులు సమష్టి కృషి చేయాలని కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. సమన్వయం, సమర్థవంత మైన ప్రణాళిక, బలమైన అభ్యర్థుల ఎంపికతో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక దళ్ సభ్యులు పాల్గొన్నారు.

# వెన్నెలపాలెంలో కన్నులపండుగగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన.





- అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు దంపతులు.

**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 11:** మండలం వెన్నెలపాలెం గ్రామం లోని స్థానిక రామాలయం ప్రాంగణంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, కన్నులపండువగా జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజున నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ దివ్య మహోత్సవానికి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, మాధవి లత దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండప ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారికి బండారు దంపతులు ప్రత్యేక కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ మహిమాన్విత శక్తి స్వరూపిణి అయిన దుర్గామాత దివ్య ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, విజయాలు కలగాలని ఆకాంక్షించారు. సకల శుభాలు సిద్ధించి, గ్రామం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాన్ని బండారు అయ్యప్పల నాయుడు విరాళంగా అందజేశారు. విగ్రహ ప్రతిష్ఠాపన రోజున జరిగిన వైదిక పూజా కార్యక్రమాల ఖర్చులతో పాటు, ఉత్సవంలో పాల్గొన్న సుమారు 300 మంది భక్తులకు అప్పల నాయుడు సొంత ఆర్థిక సహాయంతో మహా అన్నసమారాధన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెన్నెల ఏకుల అప్పారావు, మాజీ ఎంపీటీసీ పయిల రథాల సన్యాసి రావు, పయిల జూనియర్ అప్పల నాయుడు, లోకిరెడ్డి సన్యాసి నాయుడు (అభి), వెన్నెల గిరి, పయిల ప్రసాద్, బోజంకి నాయుడు, గొంప మారునాయుడు, వాసిరెడ్డి ఈశ్వర్రావు, బండారు వీరునాయుడు, బండారు గణేష్, గోపి, కనకరాజు తదితర టీడీపీ నాయకులు, భవానీ మాలధారులు, మహిళలు, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పయిల ద్వయం





**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 11:** గ్రామంలో బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలికులు పయిల శ్రీనివాసరావు దంపతుల చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యమానికి రాష్ట్ర ఎస్ఈసి మెంబెర్ పయిల సన్యాసి రాజు, మండలం పార్టీ అధ్యక్షుడు కోన రామారావు అతిదులుగా పాల్గొన్నారు. ఈ దేవి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా దుర్గ మాత ఆశీశులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు శ్రీనివారావు తెలిపారు. దానిలో భాగంగా బొంకులదిబ్బ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోస్టర్ ఆవిష్కరణ, దుర్గ దేవి లక్కీ డ్రా బుక్ ల ను రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్ఈసి మెంబెర్ పయిల సన్యాసి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు మెంబెర్ పయిల అప్పల నాయుడు సత్యవేణి, యూత్ సభ్యులు చీపురుపల్లి శ్రీనివాస రావు, గండి మహేష్, బోండా శంకర్, పయిల పైడం నాయుడు, లాలం ముత్యాల నాయుడు, గండి ముకేష్, గండి కిరణ్, రొంగలి అయ్యబాబు, వర్రీ నుకేంద్ర, పయిల అప్పారావు, రెడ్డి గణేష్, రొంగలి చరణ్, పయిల ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11**: గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, అంపోలు రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మండపంలో శ్రీదేవి నవరాత్రుల కలశ స్థాపన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారిని గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేద రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# కామాక్షి దేవి ఆలయంలో దేవినవరాత్రులు ప్రారంభం.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** నిదానందొడ్డి లో వేంచేసియున్న కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ఘనంగ ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఊరేగింపులు మన్యం జిల్లాల టిడిపి ఇన్చార్జ్ దాడి రత్నాకర్ ప్రారంభించారు. వేల్పుల వీధి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు, అనంతరం పచ్చ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పొన్నాడ వెంకట సత్య నరసింహాఆచారి (పెదబాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మాజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెదురుపాటి సుందరయ్య (బాబి), పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కన్యకపరమేశ్వరి ఆలయం లో శరన్నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో వాసవి కన్యకపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం బేడసేవ, శ్రీ చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు వుప్పల రవిరామ్ జవహర్, కార్యదర్శి, శ్రీధరాల సోమరాజు, కోశాధికారి కడిమిశెట్టి అచ్యుతరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి వివిఎస్ మాణిక్యం, కమిటీ సభ్యులు, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రైతుల సంత ప్రధమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి.

- **ప్రతి వర్షపు నీటి చుక్కనీ భూమి లోనికి ఇంకించాలి.**
- **గాలినీ, నీటినీ, భూమినీ ఆరోగ్యంగా ఉండాలి.**
- **సమస్త జీవరాశినీ సంరక్షించే బాధ్యత మనదే.**
- **దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, జిల్లా అధ్యక్షులు, గో ఆధారిత ప్రకృతి రైతుల సంఘం.**




**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 11:** ప్రకృతి రైతుల సంత 18 వ తేదీ న ఆంధ్ర విశ్వవిద్యాలయం మద్దిలపాలెం ఎ హబ్ వద్ద నిర్వహించే ప్రధమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి అని గో ఆధారిత ప్రకృతి రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ కోరారు. ఆదివారం ఉదయం ఆర్గానిక్ సంత వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనారోగ్యం కల్పించే రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా ప్రకృతి ఆధారంగా పండిన పంటలె ఆరోగ్యకరమని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పండిన పంటలె ఆహారంగా తీసుకుంటే మంచిది అని వివరించారు. ప్రస్తుతం ఉన్న శీతోష్ణస్థితి పరిస్థితులను దృష్టి లోనికి తీసుకుని ప్రతి వర్షపు నీటి చుక్కనీ భూమి లోనికి ఇంకించాలని కోరారు. గాలినీ, నీటినీ, భూమినీ ఆరోగ్యంగా ఉంచాలని కోరారు. సమస్త జీవరాశినీ సంరక్షించే బాధ్యత మనదే అని పేర్కొన్నారు. ఎల్ నినో సూపర్ ఎల్ నినొ ల నేపథ్యంలో సమస్త జీవరాశికీ నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో నేటివ్ స్ప్రౌట్ ప్రతినిధి దొడ్డా మహేష్, ఫార్మ్ ఫ్రెషో ప్రతినిధి పెనుమత్స ప్రసాద రాజు, సమతుల్య జగదీష్, తృప్తి భోజనశాల నిర్వాహకులు సత్యనారాయణ, మేంగోమేన్ అప్పాజీ, గోమాత్య ప్రతినిధి బివిఆర్ రాజు, ఆర్గానిక్ రైతు త్రినాథ్, కోకో అండ్ కేన్ శేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సమన్వయకర్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు.







**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** దసరా శరన్నవరాత్రుల ప్రారంభం (ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి) సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఎస్పీ సతీమణి 3 వ అదనపు సివిల్ జడ్జి మరియు 13 వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నికితా సెంగర్ తో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్ర మైన నూకాంబిక అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీ దంపతులకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ దంపతులు అమ్మవారి మూలవిరాట్‌ను దర్శించుకుని, ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛారణల నడుమ విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ పాలకమండలి సభ్యులు శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్, చైర్మన్ గొల్లబాబు, ఆలయ పాలకమండలి సభ్యులు, డైరెక్టర్లు, ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ, టౌన్ సీఐ ప్రేమకుమార్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం...

- **రూ.69 లక్షలతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం,**
- **శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..**







**కొత్తపేట, పెన్ సత్తా, అక్టోబర్ 11**: కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధి కార్యక్రమాలకు విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు పేర్కొన్నారు. రావులపాలెం మండలం కొమరాజులంకలో రూ.36 లక్షల పంచాయతీరాజ్ 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ను ఆయన ప్రారంభించారు. గ్రామీణ వైద్య సేవలు మెరుగుదలకు హెల్త్ క్లినిక్ ల నిర్మాణం దోహదం చేస్తుందన్నారు. అనంతరం రూ.33 లక్షల పుష్కర నిధులతో నిర్మించనున్న రహదారికి భూమి పూజ నిర్వహించారు. 2027 పుష్కరాలను ఘనంగా నిర్వహించడానికి అవసర మైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

## శతకం పట్టు కనకదుర్గ లో దేవీ నవరాత్రులు ప్రారంభం.



**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11**: ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజాము నుండి అనేకమంది భక్తులు అమ్మవారి మాల ధరించారు. మొదటి రోజు అమ్మవారికి శ్రీ స్వర్ణ కవచ దుర్గాదేవిగా అలంకరణ చేసినవారు ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు కె హరి నారాయణ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ్యులు అభిషేక నిర్వహించారు. ఉదయం భక్తులు భవని మాల ధరించారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, ఆలయ నిర్వాకులు కాండ్రేగుల నాయుడు అండ్ బ్రదర్స్ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి కమిటీ, గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు





**నక్కపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** మండలంలో పలు గ్రామాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కాగిత,నక్కపల్లి, ఉపమాక, చినదొడ్డిగల్లు, ఉద్దండపురం, ఎన్ నరసాపురం, చందనాడ, దేవవరం, మన బాలవానిపాలెం తదితర గ్రామాల్లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుండి ప్రారంభయ్యాయి. అమ్మవారి ఉత్సవముర్తులను పల్లకిలో వేంచేసి తీన్మార్ డబ్బులతో గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ గ్రామాల్లో పెద్ద ఎత్తున మహిళలు బోనాలు శిరస్సును ధరించి ఊరేగారు. అనంతరం ఆలయాల వద్ద బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భవాని శరణు ఘోష చెప్పుకుంటూ మాల ధారణ భవాని భక్తులు భజనలు చేశారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. అనంతరం అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయాల వద్ద భారీ విద్యుత్ దీపాలంకరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.



# ప్రేక్షకులును ఆకట్టుకున్న నాటకం పోటీలు.





**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 11:** దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక గవరపాలెం శతకం పట్టు కనకదుర్గమ్మ నవరాత్రి మహోత్సవాల లో భాగంగా గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రి రమేష్ కళ్యాణ వేదిక పై ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక ఉత్సవాలు ఆదివారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి నాటికి పోటీలను ప్రారంభించారు.
అనంతరం గుంటూరు జిల్లా తాడేపల్లి వారిచే అరవింద్ ఆర్ట్స్ బాబోయ్ పెళ్ళాం అను హాస్య నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది, చిలువూరి నాగేశ్వర రావు రచించిన, దర్శకత్వం గంగోత్రి సాయి, స్థానిక గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రీ రమేష్ కళా నిలయంలో ప్రదర్శించబడిన, సరిగమ సంగీత పరిషత్ గుడివాడ వారిచే ఇరుకు గదులు నాటిక, రచన వల్లూరు శివప్రసాద్, దర్శకత్వం శ్రీరంగ శ్రీనివాసరావు ఈ నాటకంలు ప్రేక్షకులలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాటకోత్సవాలకు ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వర్తకులు కర్రీ సన్యాసి నాయుడు, కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, నాటక పర్యవేక్షకుడు మాజీ కౌన్సిలర్ కేఎం నాయుడు, రంగస్థలం కళాకారుడు మళ్ల సూరిబాబు, విల్లూరి సత్యనారాయణ, బుద్ధ శివాజీ, బోద్దేర రామ సత్యనారాయణ, శరగడం జగదీష్, సోదర సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రైతుల సంత ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

**ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఆహారం.. ప్రతి వర్షపు నీటి చుక్కను భూమిలోకి ఇంకించాలి**

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 11:**ఆంధ్ర విశ్వవిద్యాలయం, మద్దిలపాలెంలోని ఏ-హబ్ వద్ద ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న ప్రకృతి రైతుల సంత ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని గో ఆధారిత ప్రకృతి రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ కోరారు. ఆదివారం ఉదయం ఆర్గానిక్ సంత వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.
రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల వినియోగం లేకుండా ప్రకృతి ఆధారంగా పండించిన పంటలే ఆరోగ్యకరమైన ఆహారానికి ఆధారమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత శీతోష్ణస్థితి మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రతి వర్షపు నీటి చుక్కను భూమిలోకి ఇంకించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గాలి, నీరు, భూమిని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు సమస్త జీవరాశిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.ఎల్‌నినో, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో సమస్త జీవరాశికి నీరు అందుబాటులో ఉండేలా నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని దాట్ల సుబ్రహ్మణ్య వర్మ కోరారు. ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వార్షికోత్సవం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో నేటివ్ స్ప్రౌట్ ప్రతినిధి దొడ్డా మహేష్, ఫార్మ్ ఫ్రెషో ప్రతినిధి పెనుమత్స ప్రసాద రాజు, సమతుల్య ప్రతినిధి జగదీష్, తృప్తి భోజనశాల నిర్వాహకుడు సత్యనారాయణ, మేంగోమేన్ అప్పాజీ, గోమాతృ ప్రతినిధి బీవీఆర్ రాజు, సేంద్రీయ రైతు త్రినాథ్, కోకో అండ్ కేన్




ప్రతినిధి శేఖర్, గ్రీన్ క్లైమేట్ టీమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, సమన్వయకర్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ కోసం పోరాటం

**జర్నలిస్టుల సంక్షేమమే ఏపీఎంఎఫ్ ప్రధాన లక్ష్యం: ఢిల్లీబాబు రెడ్డి**

**విజయనగరం, పెన్ సత్తా, అక్టోబర్ 11:**జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారమే ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) ప్రధాన లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఆదివారం విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏపీఎంఎఫ్ జిల్లా వార్షిక మహాసభకు ఆయన అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 60 ఏళ్లు దాటిన జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వంతో పోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులోనూ సంఘం తరపున కృషి చేసినట్లు వెల్లడించారు.ముఖ్య అతిథి మజ్జి సిరి సహస్ర మాట్లాడుతూ, సమాజం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు. విశిష్ట అతిథి, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల రఘు మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా ఉంటూ సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకుడు గోవిందరాజులు మాట్లాడుతూ, జర్నలిస్టులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మహాసభకు విశాఖ జిల్లా ఏపీఎంఎఫ్ అధ్యక్షుడు కె. కిరణ్ కుమార్, రాష్ట్ర ఉప కార్యదర్శి లత, కోనసీమ జిల్లా అధ్యక్షుడు సుధీర్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తమ్ము అప్పలరాజు, కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

**ఏపీఎంఎఫ్ విజయనగరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

మహాసభలో ఏపీఎంఎఫ్ విజయనగరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వాడాడ గౌరీ శంకరరావు, ప్రధాన కార్యదర్శిగా అల్లాడ వెంకటరమణ, కోశాధికారిగా గంధవరపు అరుణ్ కుమార్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులు, సంయుక్త కార్యదర్శులను ఎంపిక చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## అమరాపురం టీడీపీ నాయకులు దాదు సోదరుడు కుమారుడు రహమతుల్లా,వివాహ వేడుకకు హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి



**అమరాపురం అక్టోబర్ 11 (లీగల్ పాయింట్):**హిందూపురంలోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అమరాపురం టీడీపీ నాయకులు దాదు అన్న కుమారుడు రహమతుల్లా, వివాహ వేడుకలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులు సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అడ్వొకెట్ రాధాకృష్ణ, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతీ, ప్రసాద్, లెజెండ్ యువ నాయకుడు కే ఎన్ శివ, , మాజీ జడ్పీటీసీ నరసింహ మూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ మారెమ్మ దేవి

- గుమ్మయ్యగారిపల్లి ఆలయంలో వైభవంగా దేవీ నవరాత్రుల ప్రారంభం
- చిన్నారుల కోలాటం, భగవద్గీత పారాయణంతో భక్తులను అలరించిన విద్యార్థులు





**గోరంట్ల, అక్టోబర్ 11,(లీగల్ పాయింట్):**మండలంగుమ్మయ్య గారిపల్లిలోని శ్రీ మారెమ్మ దేవాలయంలో దేవీ నవరాత్రులు ఆదివారం వైభవంగా ప్రారంభమ య్యాయి.దసరా పండుగను పురస్క రించుకొని శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా తిరుపతి కి హరి సహకారంతో డాక్టర్ బి. దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి పుష్పాలంకరణ చేసి ప్రత్యేక పూజలు, అభిషేకం, కుంకుమార్చన, గోపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల కోసం సరస్వతమ్మ, లక్ష్మీనారాయణ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా సోమందేపల్లిలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు ఆలయంలో ప్రదర్శించిన కోలాటం, భగవద్గీత పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, రామ్మోహన్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బిజినెస్

# వెండి భారీ పతనం.. అసలు కారణం ఇదే!



సాధారణంగా బంగారం, వెండి అంటే చాలామందికి ఇష్టం. కొందరు ఆభరణాల కోసం కొనుగోలు చేస్తే.. మరికొందరు భవిష్యత్తులో మంచి లాభాలు వస్తాయనే ఆశతో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, గత కొంతకాలంగా బంగారంతో పోలిస్తే వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. దీంతో వెండిలో పెట్టుబడి పెట్టినవారు ఆందోళన చెందుతున్నారు. గతంలో మంచి రాబడులు ఇచ్చిన వెండి ఇప్పుడు ఎందుకు తగ్గుతోంది? అసలు ధరల పతనానికి కారణాలేంటి? అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### అందుకే వెండికి డిమాండ్

వెండిని మనం సాధారణంగా ఆభరణాలు, పూజా సామగ్రి, పట్టీలు, మెట్టెలు, దేవుడి విగ్రహాలు, గ్లాసులు వంటి వస్తువుల తయారీలో ఉపయోగిస్తుంటాం. అయితే.. వెండికి డిమాండ్ పెరగడానికి ఇవే ప్రధాన కారణాలు కావు. పారిశ్రామిక రంగంలో కూడా వెండిని విస్తృతంగా వినియోగించడంతో వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ విద్యుత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ చిప్‌లు, డేటా సెంటర్లు వంటి రంగాల్లో వెండి కీలక పాత్ర పోషిస్తుంది. వెండికి విద్యుత్‌ను సమర్థవంతంగా ప్రసారం చేసే లక్షణం ఉండటంతో అనేక ఎలక్ట్రానిక్ పరికరాల్లో దీన్ని ఉపయోగిస్తారు. అందువల్ల పారిశ్రామిక రంగంలో డిమాండ్ పెరిగినా, తగ్గినా వెండి ధరలపై ప్రభావం పడుతుంది. అంతర్జాతీయ మార్కెట్లలో జరిగే మార్పులు కూడా వెండి ధరలను ప్రభావితం చేస్తాయి.

### బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం

ఇటీవల బంగారం, వెండి ధరల మధ్య వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర సుమారు 3 శాతం తగ్గగా, వెండి ధర ఏకంగా 16 శాతం పడిపోయింది. గత ఆరు నెలల్లో వెండి 20.14 శాతం, గత నెలలో 8.14 శాతం తగ్గినట్లు నివేదికలు చెబుతున్నాయి. పరిశ్రమల్లో వెండి వినియోగం తగ్గితే.. భవిష్యత్తులో వెండికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంటుందని పెట్టుబడిదారుల్లో ఆందోళన కలుగుతోంది. అమెరికా డాలర్ బలపడటం కూడా వెండి ధరలను ప్రభావితం చేయవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి సాధారణంగా డాలర్లలో ట్రేడవుతుంది. డాలర్ బలపడినప్పుడు ఇతర కరెన్సీలు ఉపయోగించే కొనుగోలుదారులకు వెండి ఖరీదుగా మారే అవకాశం ఉంటుంది. దీంతో డిమాండ్‌పై ప్రభావం పడవచ్చు.

### ఈ రోజు వెండి ధరలు

వెండి రేటు గత వారం రోజులుగా స్థిరంగా ఉంది. దీంతో కేజీ సిల్వర్ ధర హైదరాబాద్, విజయవాడలలో రూ.2.45 లక్షల వద్ద ఉంది. ఢిల్లీలో కేజీ వెండి రేటు రూ.2.40 లక్షల వద్ద ఉంది.

# ఆన్‌లైన్ షాపింగ్ జోరు..

## 48 గంటల్లో రూ.24,000 కోట్ల సేల్స్!

దసరా, దీపావళి వంటి పండుగల సీజన్ వచ్చిందంటే చాలు.. కొత్త బట్టలు, స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు లాంటి వస్తువులు కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తారు. ముఖ్యంగా.. ఆన్‌లైన్‌లో భారీ డిస్కౌంట్లు, బ్యాంక్ ఆఫర్లు, ఎక్స్ఛేంజ్ డీల్స్ అందుబాటులో ఉండటంతో షాపింగ్ చేసేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈసారి కూడా పండుగల సేల్స్‌లో ఇదే ట్రెండ్ కనిపిస్తోంది. ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలు ప్రారంభించిన సేల్స్‌కు వినియోగదారుల నుంచి భారీ స్పందన లభించింది. కేవలం 48 గంటల్లోనే (రెండు రోజుల్లో) ఏకంగా రూ.24,200 కోట్ల విలువైన వస్తువులు అమ్ముడైనట్లు రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదిక వెల్లడించింది.



### రెండు రోజుల్లోనే..

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, జియో వంటి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో పండుగల సేల్స్ ప్రారంభం కావడంతో ఆన్‌లైన్ షాపింగ్ ఊపందుకుంది. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం.. మొదటి రెండు రోజుల్లోనే దేశవ్యాప్తంగా సుమారు 6 కోట్ల నుంచి 6.5 కోట్ల మంది వినియోగదారులు ఈ సేల్స్‌లో పాల్గొన్నారు. వీరు మొత్తం 8 కోట్ల నుంచి 9 కోట్ల వరకు ఆర్డర్లు చేసినట్లు అంచనా. సాధారణ రోజుల్లో జరిగే వ్యాపారంతో పోలిస్తే ఈ రెండు రోజుల్లో నమోదైన అమ్మకాలు సుమారు ఆరు రెట్లు ఎక్కువగా ఉండటం విశేషం. అంటే, పండుగల సమయంలో ఆన్‌లైన్ షాపింగ్‌కు ప్రజలు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు.. నిత్యావసరాలు, ఇతర వస్తువులను తక్కువ సమయంలో ఇంటికి చేర్చే క్విక్ కామర్స్ సేవలకు కూడా డిమాండ్ పెరిగింది. ఈ విభాగంలో సాధారణ రోజులతో పోలిస్తే నాలుగు నుంచి ఐదు రెట్లు అధిక వ్యాపారం నమోదైనట్లు నివేదిక పేర్కొంది.

### స్మార్ట్‌ఫోన్ సేల్స్ ఇలా

ఈ పండుగల సేల్స్‌లో స్మార్ట్‌ఫోన్లు అత్యధిక అమ్మకాలు సాధించిన ఉత్పత్తులుగా నిలిచాయి. కొత్త ఫోన్లు కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ డిస్కౌంట్లు, పాత ఫోన్లపై ఎక్స్ఛేంజ్ ఆఫర్లు అందుబాటులో ఉండటంతో చాలామంది ఈ అవకాశాన్ని ఉపయోగించుకున్నారు. నివేదికలో వెల్లడైన.. మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్ల వాటా 38 నుంచి 40 శాతం వరకు ఉంది. వీటి విలువ సుమారు రూ.9,100 కోట్ల నుంచి రూ.9,600 కోట్లుగా అంచనా వేశారు.

### గృహోపకరణాలకు డిమాండ్

స్మార్ట్‌ఫోన్ల తర్వాత కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు మంచి అమ్మకాలను నమోదు చేశాయి. టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులను కొనుగోలు చేసేందుకు చాలామంది ఆసక్తి చూపించారు. ఈ విభాగం మొత్తం అమ్మకాల్లో 25 నుంచి 27 శాతం వాటాను దక్కించుకున్నట్లు నివేదిక అంచనా వేసింది. వీటి అమ్మకాల విలువ సుమారు రూ.6,000 కోట్ల నుంచి రూ.6,500 కోట్ల వరకు ఉంది.

### ఫ్యాషన్ ఉత్పత్తుల సేల్స్

కొత్త బట్టలు, చెప్పులు, ఇతర ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లు కూడా జోరుగా సాగాయి. మొత్తం అమ్మకాల్లో.. ఫ్యాషన్ విభాగం 15 నుంచి 18 శాతం వాటాను పొందినట్లు అంచనా. ఈ విభాగం ద్వారా.. సుమారు రూ.3,630 కోట్ల నుంచి రూ.4,350 కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు నివేదిక పేర్కొంది. ముఖ్యంగా తక్కువ ధరల్లో అందుబాటులో ఉండే ఫ్యాషన్ దుస్తులకు చిన్న పట్టణాల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది.

### చిన్న పట్టణాల్లోనూ కూడా..

గతంలో ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువగా మెట్రో నగరాలకే పరిమితమై ఉండేది. కానీ ఇప్పుడు టైర్-2 నగరాలు, చిన్న పట్టణాల్లోనూ ఈ-కామర్స్ వినియోగం పెరుగుతోంది. ఇంటి వద్దకే వస్తువులు డెలివరీ కావడం, ధరలను పోల్చి చూసుకునే అవకాశం ఉండటం, ఆన్‌లైన్ ఆఫర్లు అందుబాటులో ఉండటం ఇందుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

## గ్రీన్ కార్డు ప్రోగ్రామ్ సస్పెన్షన్‌పై స్పందించిన ఇన్ఫోసిస్

ఇంటర్నెట్ డెస్క్: అర్హులైన విదేశీ కార్మికులకు గ్రీన్‌కార్డు కోసం కంపెనీలు స్పాన్సర్ చేయడానికి వీలు కల్పించే పర్మ్ కార్యక్రమం నుంచి అమెరికా తమను సస్పెండ్ చేయడంపై ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ స్పందించింది. ఈ నిర్ణయం తమ కార్యకలాపాలపై గణనీయమైన ప్రభావం చూపదని భావిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ వెల్లడించింది. 'ట్రంప్ సర్కారు పర్మ్ ప్రోగ్రాం నుంచి ఇన్ఫోసిస్‌ను సస్పెండ్ చేసింది. ఇది కంపెనీ కార్యకలాపాలపై పెద్దగా ప్రభావం చూపదని భావిస్తున్నాం. అమెరికాలో సాంకేతికతకు, ఆవిష్కరణలకు, స్థానిక ఉద్యోగాల నియామకాలకే కంపెనీ పెట్టుబడులు పెడుతోంది. అమెరికాలో వర్తించే నిబంధనలకు, చట్టాలన్నింటికీ కట్టుబడి ఉన్నాం" అని ఇన్ఫోసిస్ తెలిపింది.




హెచ్-1బీ వీసా ఉద్యోగులకు గ్రీన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు కంపెనీలను అనుమతించే పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ (పర్మ్) నుంచి మైక్రోసాఫ్ట్, టాటా, ఇన్ఫోసిస్, విప్రో సహా మొత్తం 8 దిగ్గజ ఐటీ కంపెనీలను అమెరికా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే, గత కొన్నేళ్లుగా భారత ఐటీ కంపెనీల గ్రీన్ కార్డు దరఖాస్తులను గణనీయంగా తగ్గించినట్లు టెక్ వర్గాలు చెబుతున్నాయి. యూఎస్ ఆర్థిక సంవత్సరం-26లో టీసీఎస్ కేవలం 2 పర్మ్ దరఖాస్తులు మాత్రమే సమర్పించడం గమనార్హం.

# మూడో టీ20లో భారత్ థ్రిల్లింగ్ విక్టరీ

## సిరీస్‌లో 2-1 ఆధిక్యం

**మూడో టీ20లో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం**

**14 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 2-1 ఆధిక్యం**

**విరుచుకుపడ్డ అభిషేక్ శర్మ (69), ఇషాన్ కిషన్ (37)**

**మూడు వికెట్లతో రాణించిన అర్ష్‌దీప్ సింగ్**



ఈ నెల 14న హైదరాబాద్‌లో ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 ఇండోర్ వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మూడో టీ20లో టీమిండియా 14 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం సాధించింది. పరుగుల వరద పారిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటర్లు, ఆ తర్వాత బౌలర్లు సమష్టిగా రాణించడంతో భారత్ గెలుపొందింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 223 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 69; 6 ఫోర్లు, 5 సిక్సర్లు) విండీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతనికి ఇషాన్ కిషన్ (18 బంతుల్లో 37) తోడవడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత తిలక్ వర్మ (28), నితీశ్ కుమార్ రెడ్డి (21), అక్షర్ పటేల్ (20) కూడా కీలక పరుగులు జోడించడంతో భారత్ భారీ స్కోరు చేయగలిగింది. విండీస్ బౌలర్లలో రోస్టన్ చేజ్, షమార్ స్ప్రింగర్, షమార్ జోసెఫ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. 224 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో వెస్టిండీస్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్ (5)ను అర్ష్‌దీప్ సింగ్ తక్కువ స్కోరుకే పెవిలియన్ చేర్చాడు. అయితే, షిమ్రాన్ హెట్మెయర్ (43), కమిల్ పూరన్ (42) దూకుడుగా ఆడి జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో విండీస్ లక్ష్యానికి దూరమైంది. చివర్లో షమార్ స్ప్రింగర్ (11 బంతుల్లో 35 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ 3 వికెట్లతో సత్తా చాటగా, నమన్ ధీర్ 2 వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఒక జట్టు లక్ష్యాన్ని కాపాడుకోవడం ఇదే తొలిసారి. మ్యాచ్‌కు మంచు ప్రభావం పెద్దగా లేకపోవడం భారత బౌలర్లకు కలిసొచ్చింది. ఇరుజట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరగనుంది.

## ఆ 'నలుగురు కలిసి' 600 వికెట్లు..

## ఆసీస్ బౌలర్ల సరికొత్త చరిత్ర!

ఆస్ట్రేలియా ప్రఖ్యాత బౌలింగ్ చతుష్టయం టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. పేసర్లు పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయన్‌లతో కూడిన ఈ బృందం.. కలిసి ఆడిన టెస్టుల్లో 600 వికెట్లు పడగొట్టిన తొలి బౌలింగ్ బృందంగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. దక్షిణాఫ్రికాతో డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ టెస్టు ప్రారంభానికి ముందు ఈ నలుగురు బౌలర్లు కలిసి 37 టెస్టుల్లో 599 వికెట్లు తీశారు. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టడం ద్వారా తమ 38వ టెస్టులో 600 వికెట్ల మైలురాయిని దాటారు. ఈ 38 మ్యాచుల్లో కమ్మిన్స్ అత్యధికంగా 160 వికెట్లు పడగొట్టగా, స్టార్క్ 155, హాజిల్‌వుడ్ 152, లైయన్ 140 వికెట్లతో తమ వంతు పాత్ర పోషించారు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే బృందంగా ఆడుతూ 600 వికెట్ల మైలురాయిని దాటిన తొలి బౌలింగ్ చతుష్టయం ఇదే కావడం విశేషం. వీరి తర్వాత రెండో స్థానంలో ఉన్న ఇంగ్లండ్‌కు చెందిన జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్, బెన్ స్టోక్స్, మొయిన్ అలీల చతుష్టయం 34 టెస్టుల్లో కలిసి 433 వికెట్లు మాత్రమే తీసింది. దీన్నిబట్టి ఆసీస్ బౌలర్ల ఆధిపత్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు మాట్ రెన్షా సెంచరీతో 390 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను ఈ నలుగురు బౌలర్లు కట్టడి చేశారు. కమ్మిన్స్ మూడు వికెట్లు తీయగా, హేజిల్‌వుడ్, లైయన్ చెరో రెండు వికెట్లు, స్టార్క్ ఒక వికెట్ పడగొట్టారు. దీంతో దక్షిణాఫ్రికా 197 పరుగులకే 8 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.



## స్పోర్ట్స్

# మరోసారి చెలరేగిన ఫర్హాన్, సదాకత్.. పాక్ ఘన విజయం



స్వదేశంలో శ్రీలంకతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను పాక్ మరో మ్యాచ్ మిగిలుండగానే కైవసం చేసుకుంది. ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో గెలిచిన ఆతిథ్య జట్టు.. ఇవాళ జరిగిన రెండో మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్‌లో చెలరేగిన పాక్ ఆటగాళ్లు సాహిబ్‌జాదా ఫర్హాన్, మాజ్ సదాకత్ రెండో మ్యాచ్‌లోనూ విజృంభించారు. తొలి మ్యాచ్‌లో తృటిలో సెంచరీ మిస్ (89) చేసుకున్న ఫర్హాన్ రెండో టీ20లోనూ భారీ అర్ధ సెంచరీ సాధించాడు. తొలి మ్యాచ్‌లో మెరుపు అర్ధ సెంచరీ (50) చేసిన మాజ్ సదాకత్ రెండో టీ20లో నాలుగు పరుగుల తేడాతో (96) సెంచరీని చేజార్చుకున్నాడు. ఫర్హాన్, సదాకత్ చెలరేగడంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 215 పరుగులు చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో ఫకర్ జమాన్ (22), హసన్ నవాజ్ (19 నాటౌట్) కూడా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. లంక బౌలర్లలో తీక్షణ, ఎషాన్ మలింగ, షనక తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక చేతులెత్తేసింది. 74 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన ఆ జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 7 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాక్ బౌలర్లలో ఇమ్రాన్ రంధవ (4-0-11-3) అద్భుతంగా బౌలింగ్ చేశాడు. సల్మాన్ మిర్జా 2, సైమ్ అయూబ్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని నామమాత్రపు చివరి టీ20 అక్టోబర్ 13న జరగనుంది.

# రొటీన్ సినిమాలకు చెక్ పెట్టి కొత్త ప్రయోగాలు చేస్తున్న కిరణ్ అబ్బవరం!



యువ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం ఇప్పుడు జోరు పెంచారు. వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన, తాజాగా తన అప్‌కమింగ్ ప్రాజెక్టులకు సంబంధించి ఎన్నో ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. ఒకవైపు కమర్షియల్ హంగులతో పాటు, మరోవైపు సరికొత్త జోనర్లలో నటిస్తూ తన కెరీర్‌ను పరుగులు పెట్టిస్తున్నారు. గతంలో వచ్చిన 'మీటర్' సినిమా ఫ్లాప్ కావడం తనకెంతో నేర్పించిందని, రొటీన్ కథలను ప్రేక్షకులు ఆదరించరనే సత్యాన్ని ఆ సినిమా ద్వారా గ్రహించానని కిరణ్ ఓపెన్‌గా చెప్పారు. ఇకపై ప్రతి విషయంలోనూ ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'రియాలిటీ' మధ్యతరగతి యువకులు పెళ్లి విషయంలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, తక్కువ బడ్జెట్‌లో వివాహం చేసుకోవాలనుకునే కుర్రాడి కష్టాల ఆధారంగా ఈ సినిమా వినోదాత్మకంగా రానుంది. డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా డిజిటల్ వరల్డ్‌లోకి కూడా అడుగుపెడుతున్నారు కిరణ్. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గువ్వల చెరువు ఘాట్' అనే వెబ్ సిరీస్‌తో ఆయన ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. 1980ల నాటి రాజకీయ నేపథ్యంతో ఎనిమిది ఎపిసోడ్లుగా రూపొందుతున్న ఈ సిరీస్‌లో ఆయన జర్నలిస్ట్‌గా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక భారీ చిత్రాల విషయానికొస్తే.. 'కాంతార: చాప్టర్-1'కి పని చేసిన శ్రీకాంత్ పుప్పాల డైరెక్షన్‌లో 'ఇంద్రపుత్ర' సినిమా చేస్తున్నారు. ఇది పీరియాడిక్ డ్రామా కాదని, కేవలం తొలి 15 నిమిషాలు మాత్రమే మైథలాజికల్ టచ్ ఉండే నేటి తరపు కథ అని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. అలాగే తనే స్వయంగా నిర్మాతగా వ్యవహరిస్తున్న 'హతః' అనే హారర్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకులను సీట్ల అంచున కూర్చోబెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి వైవిధ్యమైన కథలతో కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ కొత్త ప్రయోగాలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.

# కామ్రేడ్ కల్యాణ్ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్..!

శ్రీ విష్ణు హీరోగా వచ్చిన లేటెస్ట్ మూవీ కామ్రేడ్ కల్యాణ్. ఈ చిత్రంలో మహిమ నంబియార్ హీరోయిన్ నటించింది. ఈ సినిమాకు జానకీరామ్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తోంది. మొదటి రోజు పాజిటివ్ టాక్ రాకపోయినప్పటికీ.. వసూళ్లపరంగా రాణించింది. మొదటిరోజు రూ.4.5 కోట్ల గ్రాస్ కలెక్షన్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే రెండో రోజు ఈ చిత్రం వసూళ్లపరంగా దూసుకెళ్లింది. ఫస్ట్ డే కేవలం రూ.4.5 కోట్లు మాత్రమే రాబట్టిన ఈ మూవీ.. రెండో రోజు ఊహించని కలెక్షన్స్ సాధించింది. శనివారం ఒక్కరోజే రూ.8 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. రెండో రోజుల్లో కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.12 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రత్యేక పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్.




కామ్రేడ్ కల్యాణ్ కథేంటంటే..

'కామ్రేడ్ కళ్యాణ్' విషయానికొస్తే 90వ దశకంలోని ఆంధ్రా ఒడిశా సరిహద్దు ప్రాంతం. ఓ మాదిరిగా చదువుకున్న తాడికొండ కళ్యాణ్ (శ్రీవిష్ణు).. ఊరిలో ఓ థియేటర్‌ని లీజుకు తీసుకుని నడిపిస్తుంటాడు. అప్పుడే అక్కడి అడవుల్లో నక్సలైట్ దళాల ఏరివేత కోసమని ప్రత్యేకంగా ఐపీఎస్ అధికారి జార్జ్‌కుట్టి (షైన్ టామ్ చాకో) వస్తాడు. మాస్టార్ (సాయిచంద్) దళానికీ, జార్జ్‌కుట్టీకి మధ్య యుద్ధం కొనసాగుతుండగానే, ఆ ఊరిలోకి ఒరియా అమ్మాయి సితారదేవి (మహిమా నంబియార్) తన తల్లిదండ్రులతో కలిసి వస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన తల్లి సరస్వతమ్మ (రాధికా శరత్‌కుమార్)ని కాపాడిన సితారని చూసి తొలి చూపులోనే కళ్యాణ్ ప్రేమలో పడతాడు. ఆమెతో కలిసి జీవితాన్ని పంచుకోవాలనుకుంటాడు. సితార కోసం చేసిన కొన్ని పనుల వల్ల థియేటర్‌ని నడిపే కళ్యాణ్.. కామ్రేడ్ కళ్యాణ్ అవుతాడు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోతాడు. అడవిలోని అన్నలకు, కళ్యాణ్‌కు సంబంధమేంటి? తన ప్రేయసి సితార కుటుంబాన్ని కష్టాల నుంచి గట్టెక్కించాడా? సితార కుటుంబం కష్టాల్లో కూరుకుపోవడానికి కారణమేమిటి? అనేది మిగతా స్టోరీ.

# రవితేజ కొత్త సినిమా టైటిల్ ఖరారు.. 'తులాభారం'తో వస్తున్న మాస్ మహారాజా!




మాస్ మహారాజా రవితేజ, విభిన్న చిత్రాల దర్శకుడు వివేక్ ఆత్రేయ కలయికలో రాబోతున్న కొత్త సినిమా టైటిల్‌ను చిత్ర బృందం ప్రకటించింది. ఈ చిత్రానికి 'తులాభారం' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేస్తూ, ఒక ప్రత్యేకమైన టైటిల్ డాక్యుమెంటరీని విడుదల చేసింది. ఈ వినూత్న ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. బ్రిడ్జ్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా తెరకెక్కుతోంది. వివేక్ ఆత్రేయ తనదైన శైలిలో కథను సిద్ధం చేయగా, రాక్‌స్టార్ వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. రవితేజ మార్క్ ఎనర్జీ, వివేక్ ఆత్రేయ సృష్టించే బలమైన పాత్రలు కలిసి ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తాయని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసిన 'తులాభారం' టైటిల్ డాక్యుమెంటరీ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచుతోంది. ఇందులో చిత్ర నిర్మాణం, నేపథ్యానికి సంబంధించిన కొన్ని విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియాంక మోహన్, అనశ్వర రాజన్ కథానాయికలుగా నటిస్తుండగా, జేడీ చక్రవర్తి, తరుణ్ భాస్కర్ కీలక పాత్రలు పోషించనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని చిత్ర బృందం పేర్కొంది.

# ఎన్టీఆర్ -- ప్రశాంత్ నీల్ 'డ్రాగన్' షూటింగ్‌పై క్రేజీ అప్‌డేట్.. నవంబర్ నుంచి కొత్త షెడ్యూల్ షురూ!



టాలీవుడ్ మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ అయిన 'డ్రాగన్' మూవీ కోసం యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే మాస్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి చిత్ర యూనిట్ నుంచి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్ అవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న తారక్ త్వరలోనే మళ్లీ సెట్స్‌లోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ చిత్రం కోసం ఒక భారీ సెట్‌ను ఇప్పటికే నిర్మించారు. నవంబర్ మొదటి వారం నుంచి ఈ సెట్‌లో 'డ్రాగన్' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు చిత్రంలోని ఇతర ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలను తెరకెక్కించనున్నారు. ఇదిలా ఉంటే, ప్రశాంత్ నీల్ సినిమాలలో ఇప్పటివరకు విజువల్స్ అన్నీ ప్రధానంగా డార్క్, బ్లాక్ అండ్ గ్రే షేడ్స్‌లో ఉండటం తెలిసిందే. అయితే, ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మాత్రం ఒక ప్రత్యేకత ఉండబోతోందని టాక్. ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్ పూర్తిగా కలర్‌ఫుల్‌గా, సరికొత్త విజువల్ వండర్‌లా సాగుతాయని ప్రచారం జరుగుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్ స్టార్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. తారక్ కెరీర్‌లో మరో సరికొత్త మైలురాయిగా నిలవబోతున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ తారాస్థాయికి చేరుకుంటున్నాయి.



# విజయ్ దేవరకొండ రుద్రతాండవం.. రణబాలిలో ఈ సాంగ్ చూశారా..?

తెలుగు సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రణబాలి' ఒకటి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సినిమా ప్రమోషన్స్‌ను మరింత జోరుగా నిర్వహిస్తున్న మేకర్స్.. తాజాగా రెండో పాట 'కోబలి'ని విడుదల చేశారు.

**రణబాలి నుంచి రెండో పాట**

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన 'రణబాలి' అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ముందుగా స్పాటిఫైలో విడుదలైన 'కోబలి' పాట లిరికల్ వీడియోను తాజాగా యూట్యూబ్‌లోనూ విడుదల చేశారు. 'కోబలి' పాట పవర్‌ఫుల్‌గా సాగుతూ ఆకట్టుకుంటోంది. అర్థవంతమైన సాహిత్యం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అజయ్-అతుల్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సినిమా విడుదలకు ముందు వచ్చిన ఈ రెండో పాటతో 'రణబాలి'పై ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉంది.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com